# షార్ట్ క్రాస్ రోడ్స్

- యామినీ సరస్వతి

చంద్రుడు మండిపోతున్నాడు.

మాడి మసైపోయినట్టుగా నల్లని మబ్బు కమ్మేసింది.

సూర్యుడు బాగా చల్ల బడిపోయాడు. గొంతు దాకా తాగి, కడుపునిండా మెక్కి గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు పశ్చిమ దిశా గర్భంలో.

ఏమీచేయలేని తారలు నిరాశగా నిస్పృహతో నిట్టూరుస్తూ మినుకు మినుకుమని గుడ్డిగా వెలుగుతున్నాయ్.

అవి మంచివాడికి వెలుగు నివ్వలేవు. చెడ్డ వాడికి దారినీ మూసెయ్యలేవు. హఠాత్తుగా తిరగబడ్డ యువతరంలాగా మెరుపు మెరిస్తేనే కాని వెలుగు రాదు. చీకటి పోదు.

అంతదాకా అంధకారం కాకున్నా గుడ్డి వెలుతురే.

చంద్రుడు మరీ మండిపోయేట్టుగా మబ్బులు గుంపులు గుంపులుగా వస్తున్నాయ్.

ర ర ర

"రవీ!"

సుతారంగా పొదరద్దుకుంటూ పిలిచింది ఛాయ.

కాలుస్తున్న సిగరెట్ విసిరేసి వచ్చాడు రవి.

"చూడు!"

బొమ్మలా గుండ్రంగా తిరిగింది ఛాయ.

ఆమె కట్టూ బొట్టూ నిశితంగా పరిశీలించాడు.

"ఎలా వున్నాను?" కళ్ళెగరేసి అడిగింది.

"సూపర్బ్!" అతని కంఠంలో బాధ జీరగా ధ్వనించింది.

"వెళ్దామా?"

"వూఁ"

ఛాయ ముందు కదిలింది.

ఛాయ ఛాయలా అనుసరించాడు రవి.

మేడమెట్లు దిగొచ్చి వరండాలో ఆగింది.

రవి వెళ్ళి కారు తెచ్చాడు.

ఆడుగేస్తే అరిగిపోతానా అన్నట్లుగా నడిచింది ఛాయ. ఫ్రంట్ డోర్ తెరిచాడు రవి.

కూర్చుని 'ధన్'మని తలుపు వేసింది. అది అతని గుండెలపై తన్నినట్టుగా ఫీలయ్యాడు రవి. కారు ముందుకి దూకింది.

"ఏమిటా దూకుడు?" తూలిన ఛాయ ప్రశ్నించింది.

జవాబివ్వలేదు రవి. నున్నటి సిమెంట్ రోడ్ మీద జెర్రిపోతులా జారుతోంది కారు. నల్లని కళ్ళద్దాలగుండా లోకాన్ని నిశితంగా పరిశీలిస్తోంది ఛాయ.

పూలబజార్లో వెళుతోంది కారు నెమ్మదిగా. రకరకాల పూల తెమ్మెరలు మత్తెక్కిస్తున్నాయ్.

"ఆపు!"


కారు ఆగింది.

అలవాటైన కుర్రాళ్లు పరిగెత్తుకుని వచ్చారు. మల్లెపూల దండలు కొంది ఛాయ.

కారు కదిలింది.

రవి గుండె మూలిగింది.

కొన్ని జడలో తురుముకుని, మిగిలిన దండల్ని ఇద్దరిమధ్య పెట్టింది. 'నీ నా మధ్య వుండే అడ్డుగోడలివే' నన్నట్టుగా చూసింది ఛాయ. ఇదేదీ గమనించనట్టుగా కారు డ్రైవ్ చేస్తున్నాడు రవి. ...షనడిగితే




ఓ స్టార్ హోటల్ ముందాగింది కారు.

తను దిగి, అటు తిరిగొచ్చి తలుపు తెరిచాడు రవి.

ఛాయ కారు దిగింది మహారాణిలా.

బ్యాగ్ తెరిచి వందరూపాయల నోటు అందించింది రవికి బిచ్చగాడికి పది పైసలు పడేసినట్టుగా.

అతను మరీ నిర్లక్ష్యంగా అందుకున్నాడు దాన్ని.

"సరిగ్గా పదింటికి వచ్చెయ్! గేట్లో కారాపు. నే వచ్చేస్తాను!"

రవి నోట్లో సిగరెట్ కదిలింది. తలూపేడనుకుని కదిలింది ఛాయ.

గబగబా వెళ్ళి లిఫ్ట్‌లో దూరింది. రవికి టా! టా! చెపుతున్నట్టుగా చెయ్యూపింది.

అద్దాల వెనుకనున్న కళ్లల్లో బాధ వుందో, భయం వుందో, ఆనందం వుందో, విషాదం వుందో, బ్రతుకు బరువు వుందో, దాన్ని యీద లేని కసి వుందో తెలియదు—

లిఫ్ట్ పైకి కదిలింది.

"మరో రెండు నిముషాల్లో మూడో అంతస్తులో ముప్పైమూడో నంబరు గదిలోకి దర్జాగా ...వేశిస్తుంది!" అనుకున్నాడు రవి.

ఎంగి... గదిలో ఇరవయ్యేడు రోజులూ ఛాయ మనకి ... అయ్యే వుంటుంది.

కానీ ఆ గదిలోకీ, ఛాయ హృదిలోకి రోజూ 'ఒకోక్క రవి' ఉదయిస్తాడు. సాయంకాలం ఏడింటికి! రాత్రి పదింటికి అస్తమిస్తాడు. ఆ వెలుగు వెలిగే మూడు గంటల కాలానికీ ఖరీదుంది. ఆ ఖరీదు కట్టగలిగిన షరాబే ఆనాటి రాత్రి సూర్యుడు.

అతను లాయర్ కావచ్చు. డాక్టర్ కావచ్చు విద్యార్థి కావచ్చు. వ్యాపారి కావచ్చు.... మినిస్టర్ కావచ్చు....కానీ ఆ గదిలో అడుగు పెట్టేందుకు ముందు ఛాయతో పరిచయం పెంచుకోవాలి.

ఛాయతో పరిచయం అంటే సామాన్యమా?

మంత్రులతో మంతనాలు, వ్యవహారాలూ, కాంట్రాక్టులు, కోర్టులో కేసులు గెలుపు కావాలంటే - రండి! పరిచయం చేసుకోండి....దాన్ని పెంచుకోండి—కాయ్‌రాజా కాయ్—కాలాన్నీ వేగాన్నీ, అధికారాన్నీ కొనెయ్....నోట్లు జలజలా ప్రవహిస్తే గలగల లాడిస్తే ఆనకట్ట అదే పడుతుంది.

కావలసిన ఫలితం లభిస్తుంది. కొంత అనుభవం దక్కుతుంది.

అందుకే ఆ హోటల్‌లో ముప్పై మూడో నంబరు గదికి రోజుకి అద్దె రెండొందలు మొదలుకొని, ఛాయ పరిచయ భాగ్యం ఖర్చంతా భరించాలి.

తప్పదు!

న్యాయాన్ని కొనాలన్నా, డబ్బుని రాబట్టాలన్నా, ఉద్యోగం వరించాలన్నా, మరేది కావాలన్నా విజయం డబుల్‌త్రీ చుట్టూ తిరుగుతుంది.

కానీ చిత్రమేమంటే ఛాయ ఎప్పుడూ కార్యాలయాలకూ, సచివాలయాలకూ వెళ్ళదు. అక్కడ వెలుగు వెలిగేది 'రవి' ప్రభ! అక్కడ అతని పేరు 'ఛాయాపతి'. నిక్‌నేమ్ కాదు — విజిటింగ్ కార్డు పైన్నే అలా వుంటుంది.

....సిగరెట్ విసిరేసి కారుని ముందుకి దూకించేడతను.

విశాలమైన రోడ్ల వెంట పరుగెత్తుతోంది కారు. రకరకాల వాహనాలు విసురుగా వేగంగా వెళుతున్నాయి. రోడ్డెంత విశాలంగా వుంటే వాహనాలంత విసురుగా వేగంగా వెళతాయ్ అదే చిత్రం!

కారు వెళ్ళి వెళ్ళి ఊరు చివర ఆగింది.

గేటుముందు నిలబడింది కారు.

రవి మనస్సులో ఆలోచన....ఆందోళన...

క్షణకాలం మాత్రమే ఆగేడు.

కారు 'బొంయ్!' మని అరిచింది.

లోపల గుడిసెలో వున్న కిష్టిగాడు పరిగెత్తుకుంటూ వచ్చాడు. గత మూడు నాలుగు రోజులుగా అలాగే వస్తున్నాడు వాడు. కానీ కారు గేటు దాటి లోపలికి రాకుండా వెళుతోంది రోజూ. వాడి చేతిలో వందరూపాయల నోటు వెలుగుతోంది ప్రతిరోజూ.

"దండాలయ్యా!"

నోట్లో సిగరెట్ పైకి క్రిందికి ఆడింది.

ఒక్కక్షణం నిశ్శబ్దం.

రవి జేబులోంచి వందరూపాయల నోటు తీశాడు.

చేయి చాచేడు.

కిష్టిగాడూ చేయి చాచేడు.

నోటు చేయి మారింది.

నిశ్శబ్దం! ఇద్దరిమధ్యా మంచుకత్తిలాంటి నిశ్శబ్దం—గుండెలు తెగిపోయే భయంకరమైన నిశ్శబ్దం.

"గేటు తెరువ్!"

కిష్టిగాడు ఆనందంగా తలుపుతీశాడు.

కారు సర్రున దూసికెళ్ళింది లోపలకి.

వెళ్ళి వెళ్ళి లోపలెక్కడో వున్న బంగళా ముందాగింది.

అక్కడ కాచుకునున్న చంద్రయ్య కారు వద్దకి వచ్చాడు.

తలుపు తీసి 'దణ్ణాలండీ' అన్నాడు వినయంగా.

రవి నోట్లో సిగరెట్ కదల్లేదు. పెదవులు విడలేదు. దర్జాగా క్రిందికి దిగేడు. నేరుగా బంగళాలోకి వెళ్ళేడు.

అది ఆ వూళ్ళో జమీందారులాటి నాయుడి గారి తోట! తోట మధ్యలో సినిమా సెట్‌లాంటి బంగళా! నాయుడు బొంబాయిలో వుంటాడు. ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ గొడవలతో విసిగినప్పుడు తనకి నచ్చిన, జతొచ్చిన అమ్మాయితో సొంతూ రొస్తాడు. రోజో, రెండు రోజులో నష్టాన్ని, మనస్తాపాన్ని మరిచిపోయేవరకూ వుండి వెడతాడు. మిగతా కాలమంతా అందులో కిష్టిగాడు వుంటాడు. వాడికి పిల్లలేరు పీచూ లేదు.

ఆ తోటకి ఓ సారొచ్చాడు రవి ఛాయా సమేతంగా. నాయుడి ఆతిధ్యం అందుకుని వెళ్ళేడు. అదిగో అప్పట్నించీ వస్తుంటాడు అప్పుడప్పుడు—

ఓరోజు మనస్సు రాయి తెగి అల్లల్లాడుతోన్నప్పుడు తోటకి వచ్చిన రవికి తోటలో 'నడుస్తోన్న మెరుపుతీగ' కనిపించింది. 'ఈ కంట్రీ బ్యూటీ ఎక్కడిదా?' అనుకుని కిష్టిగాడిని కేకేశాడు.

వాడు చెప్పింది విన్నాక అతని మనస్సులో మల్లెలు మొలిచాయి. చంద్రయ్య వాడికి అల్లుడి వరుస. అది వాడి భార్య. ఎంకీ, నాయుడి బావల్లగా బ్రతికేస్తున్నారు ఝూమ్మని .... టౌను చూద్దామని వచ్చేరు....

ఆ రోజునుంచి వరుసగా వస్తున్నాడు రవి. గేటుదాకా వస్తాడు. నూర్రూపాయల నోట్లు యిచ్చేస్తాడు. వెళ్ళిపోతాడు. అంతే!

డబ్బున్న మారాజులు పదవల్ని...గర చూసేడు కానీ 'ఏనుగు' నిచ్చిన ధ...నడిగితే







రవి ఒక్కడే....'ఏనుగునాంటి ధర్మనాజు' అనుకున్నాడు కిష్టిగాడు.

నిన్న వచ్చినపుడు తన మనసులోని చిచ్చుని బయటపెట్టాడు రవి.

ముందుగా కోపించుకున్నాడు. అసహ్యించుకున్నాడు. తర్వాత విస్తుబోయాడు. ఆ తర్వాత్తర్వాత తర్వా....త అర్ధం చేసుకున్నాడు. 'బుద్దికో రకం రుచి' అనుకున్నాడు.

"దొరా! దానికి సినిమా పిచ్చుంది! యాక్షన్ చెయ్యాలనే తపనుంది. తారై ఎండి తెరమీద ఎలుగెలిగి పోవాలనుంది.

నాకు తెల్సు—

నువ్వు లెక్కిందుకిస్తున్నావో అర్తంచేసుకున్నా.

చంద్రిగాని సెప్పెట్టా! ఆడు శ! శ! అన్నాడు.

ఒరే యాక్టర్లంటే లచ్చలు లచ్చలు సంపాదిస్తార్రా! ఏముందిరా ఎదవా? ఆ నా కొడుకులు ఎంగిలికూటికి సత్తన్నార్రా! వాళ్ళని సావనీ—మనకి డబ్బొస్తాది—పేరొస్తాది అంజెప్పిన. వాడు యినుకున్నాడు.

నువ్వు రేపురా...."

కదిలేడు రవి. గతమూ కదిలింది.

"నువ్విక్కడే వుండు .... అదొస్తాది" చంద్రయ్య కంఠంలో ఏదో చెప్పరాని భావం. ఆ మాటల్ని కక్కేసినట్టుగా అన్నాడు.

రవి మంచంమీద కూర్చున్నాడు. ఆ ఫోమ్ బెడ్ అతనికి ముళ్ళ మంచంలా వుంది.

చంద్రుడు బయటికి వెళ్ళేడు.

కొన్ని క్షణాల తర్వాత వచ్చింది చంద్రి.

ముంతకొప్పు .... బిగుతు రవిక....గళ్ళచీర....మల్లెపూలు.

సన్నని నడుము. విశాలమైన యవ్వన సంపద. దూసుకుపోయే ముక్కు. వెలిగే కళ్లు, మెరిసే పెదవులు, మొనతేలిన గడ్డం, పొడరు ముఖం చూడని అందాల మోము.

కళ్ళు తిరిగేయ్ రవికి. పగలే ప్రొద్దు కుంకినట్టుందతని పాలిటికి.

"లోపలికిరా!"


నడిచి వచ్చింది. తొలిరేయి పడగ్గదిలోకిలా.

"నీపేరు!"
"చం ద్ర!"
వీణ మీటినట్లయింది.
"సినిమాల్లో చేర్తావా?"
సిగ్గుపడింది.
"ఉద్యానవన లతలకంటే వనలతలే శోభాయమానంగా వుంటాయన్న కాళిదాసోక్తి అనిపించిందా క్షణంలో. అనభ్యస్త విద్యలో సహజమైన మెరుపుంటుంది—"
"ఇలారా!"
వచ్చింది....
చేయి పట్టుకుని 'కూర్చో!' అన్నాడు.
చేయి విడిపించుకుంది సున్నితంగా. 'ఫర్లేదులే!'
మళ్ళీ చేయందుకున్నాడు రవి. అతన్లో రక్తం ఎక్స్‌ప్రెస్ వేగంలో ప్రవహిస్తోంది. హఠాత్తుగా లాక్కున్నాడు దగ్గరికి.
ఆమె బుగ్గలు, పెదవులు, కళ్లు, ఆత్రంగా మళ్ళీ దొరకవా అన్నంత ఆవేశంగా ముద్దు పెట్టుకున్నాడు. అతని రెండు చేతులూ ఆమె భుజాల్ని బంధించేయి. 'చంద్రా!' అన్నాడు ఆవేశంగా.
నివ్వెరపోయింది చంద్ర....మ్మ.
విదిలించిందతన్ని.
"ఏంటిది? ఏసమిమ్మంటే ఏసాలేస్తావేంది?"
"చంద్రా!"
"శ! నోర్మూయ్! శంద్రమ్మా అను....ఇంతకీ ఏసముందా? నన్నేల్లమంటావా?"
"నే చెప్పినట్లు విను....నిన్ను హీరోయిన్ని చేస్తా"
"ఏందీ? నువ్వొచ్చే ఎదవ్వేసానికి నీ కాటికను కుని తొంగోమంటావా? నోర్మూయ్! ఎదవ సచ్చినోడా! ఏంటనుకున్నావ్రా? నా నెవరనుకున్నావ్? నా బావింటే నిన్ను తోలొలుస్తాడు?"
రవికి అవమానంతో, ఆరాటంతో మతిపోయినట్లయింది.
గట్టిగా అరిచాడు ఆవేశంతో.
"వెధవ కబుర్లు—లంజవేషాలు—నీ బావే నా దగ్గరికి పంపేడు—రా? ఇంకేం?"



"హవ్వ! ఏందిరా కూస్తున్నావ్! నా బావ నీకు నన్ను తార్చేడా? నోర్మూయ్ .... ఓరే సెంద్రిగా—యిట్రా...."
చంద్రమ్మ కేకలకి బయటే వున్న చంద్రయ్య పరుగెత్తు కొచ్చినాడు.
"ఏంటంటే!"
"సూడు! యీడు ఏసమిస్తానని నా సెయ్యట్టుకుంటున్నాడు.... ఏందిరా దొంగెదవా? అంటే నీ బావే నా కాడికి పంపిండంటున్నాడు. బుద్ధిసెప్పు...."
"చంద్రయ్యా! నువ్వెళ్ళిపో....నేను సర్దుకుంటాన్లే" కఠినంగా అన్నాడు రవి.
చంద్రయ్య ముఖం మాడిపోయింది.
"ఏంట్రా కూశావ్?" అని రవి మీదికి రాహువులా దూకేడు. దిమ్మెరపోయాడు రవి.
"నా భార్యను నీకాడ పడుకోబెట్టాల్నా? నువ్వొద్దు....నీ యేసమొద్దు....నీ లెక్కొద్దు... మర్యాదగా ఎల్లిపో! కార్లో వచ్చావని కాళ్ళు కాడుండేవాళ్ళం కనబళ్ళేదా నీకు?"
"చంద్రయ్యా!"
"నోర్మూయ్! నోరెత్తితే సంపేస్తా!"
"తన్ను....తన్ను....కాల్తో తన్ను" అరిచింది చంద్రమ్మ.
"వద్దొద్దు—వదిలెయ్!"
"నిన్ను వదలకూడదు. నీ పెండ్లాన్నిట్టాగే పంపుతావా? ఎవరికి కావాల్రా నీ లెక్క? ఎవరిక్కావాల్రా నీ ఏసాలు? ఎల్లెల్లు....నువ్వెల్లి నీ పెండ్లాన్ని ఎవని పక్కలోనన్నా పడుకోబెట్టి లెక్క సంపాదించుకో...."
"తన్నొద్దు ఒద్దొద్దొద్దు....వదిలెయ్....య్... య్...."
"కాళ్ళమీద పడ్రా!" తిట్టింది శంద్రమ్మ.
"పట్టుకుంటా .... పట్టుకుంటా .... టా.... టా...."
"ఇంగిడిసి పెట్టు బావా! బయపడి సస్తన్నాడు. బుద్దొచ్చింటాదిలే! ఏం బుద్దొచ్చిందా?"
"వచ్చిం దొచ్చిం దొచ్చిం దొచ్చిం దొచ్చిం...."
పకపక నవ్వింది చంద్రమ్మ—వదిలేడు చంద్రుడు.






పరుగెత్తేడు రవి....బయటికి .... వెలుగులోంచి చీకట్లోకి .... చీకట్లో నల్లని రాకాసిలా వున్న కార్లోకి....కారు పరిగెత్తింది. భయం భయంగా జెర్రిపోతులా నల్లని బాటవెంట చల్లగ.
రవి ఆలోచనలు డబల్ త్రీ వెంట పరిగెడుతున్నాయ్.
'తలుపు తెరిచాడు....ఛాయను ఒక తన్ను తన్నేడు. లోపలున్న ఆనాటి రవిని—ఐఏయస్ ఆఫీసర్‌ని—డొక్కలో తన్నేడు. వాడు కెవ్వుమని తన(లాగే) కాళ్ళట్టుకున్నాడు. ఛాయ-బట్టలిప్పుకున్న ఛాయ .... చీర చుట్టుకుని తన కాళ్ళట్టుకుంది. హీరోలా ఆనాటి రవిని బయటికిచ్చి ఛాయని తన కౌగిల్లోకి తీసుకున్నాడు. రవి....ఇక నీ జన్మకంతా నేనే రవిని....ఈ చీకటి వెలుగులొద్దన్నాడు. తృప్తిగా నిట్టూర్చింది ఛాయ—తనెంతో గర్వపడ్డాడు....'
హఠాత్తుగా బ్రేక్ వేశాడు రవి. పోర్టికోలో కొరాగింది. రవి ఆలోచనల్లోనుంచి బయ్టపడి లిఫ్ట్‌లో దూరి డబుల్ త్రీ ముందాగేడు. తలుపు బాదేడు గబగబా.
"ఎవడ్రా రాస్కెల్?" మొగగొంతు అరిచింది లోపల్నించి.
"తలుపు తీ...."
అంత పారవశ్యంలోనూ రవి గొంతు గుర్తుపట్టింది ఛాయ.



నెగ్లజీ చుట్టుకుని వచ్చి తలుపు తీసింది.
"ఎవరు నువ్వు? ఎందుకీ డిస్టర్బెన్స్...."
"ఛా....యా....?"
"షటప్"
పళ్ళు కొరికేడు రవి. దూకబోయేడు లోపలికి.
"ష్! తాగొచ్చావా? అవతల బెస్ట్ పార్టీ—చెడిపోయిందా యింటికొచ్చాక కొరడాతో నీ తోలు తీస్తా...." గుడ్లురిమింది ఛాయ.
చంద్రయ్య చంద్రమ్మ ఎక్కించిన నిషా దిగిపోయిందతనికి.
"గెటౌట్!"
"సారీ!" అని గిరుక్కున వెనుదిరిగేడు. దబ్‌మని ముఖానబాదినట్లు తలుపు మూతబడింది.
"ఎవరు?"
"ఎవరో రాంగ్ నంబర్!"
"కమాన్"
నవ్వుతూ వెళ్ళింది ఛాయ.

ర ర ర

"రాంగ్‌నంబర్ రవి!" అతి వేగంగా తోలుతోన్న కారు డేష్‌కొట్టి, తునాతునకలైపోయింది. రవి గుండె వేడి చల్లారింది.
చంద్రుడు చల్లగా చంద్రికతో సహా ఉదయించేడు, అర్ధరాత్రి కాబోతోన్న సమయంలో! ఆవేశే మండి మండి మసైపోయిన సూర్యుడు అర్ధాత్తుగా వెలుగారిపోయాడు.... □